ప్రజావాణి దరఖాస్తులను పరిష్కరించాలి

అర్జీలను స్వీకరిస్తున్న కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్

మహబూబాబాద్ రూరల్ : ప్రజావాణి దరఖాస్తులను వెంటనే పరిశీలించి పరిష్కరించాలని కలెక్టర్ అద్వైత్‌కుమార్ సింగ్ అన్నారు. సోమవారం కలెక్టరేట్‌లో ఆయన ప్రజలను నుంచి అర్జీలను స్వీకరించారు. బయ్యారం మండలానికి చెందిన ధరావత్ శంకర్ సోలార్ ప్రాజెక్ట్ కింద మోటర్ సెట్ మంజూరు చేయాలని అర్జీ పెట్టుకున్నారు. కేసముద్రం మండలానికి చెందిన కట్టయ్య, ఐలయ్య, వెంకన్న కమ్యూనిటీ హాల్ మంజూరు చేయాలని, పర్వతగిరికి వెంకన్న దివ్యాంగుల పింఛన్ కోసం, డోర్నకల్ మండలం ములకలపల్లికి చెందిన బండ్ల సూరమ్మ వ్యవసాయ భూమికి నీటి వసతి కల్పించాలని కలెక్టర్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో, జిల్లా అధికారులు మధుసూదన్, వెంకటేశ్వర్లు, నరసింహామూర్తి, హరిప్రసాద్, సురేశ్ పాల్గొన్నారు.

రైతులకు ఇబ్బందిలేకుండా చూడాలి

మహబూబాబాద్ రూరల్, నవంబర్ 4 : రైతులకు ఇబ్బంది లేకుండా ధాన్యం కొనుగోలు కేంద్రాలను నిర్వహించాలని కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో రైస్ మిల్లర్లతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ సూచన మేరకు మిల్లులు నిర్వహించాలన్నారు. సీఎంఆర్ డెలివరీ అయిన తర్వాత లారీలను వెంటనే పంపాలన్నారు. కొనుగోలు అనంతరం దిగుమతి నివేదికలను సమర్పించాలన్నారు. ప్రభుత్వం సూచించిన లక్ష్యాలను సకాలంలో మిల్లర్లు పూర్తి చేయాలని చెప్పారు. మండల స్థాయిలో తహసీల్దార్లు, ఎంపీడీవోలు కొనుగోలు కేంద్రాల ఇన్‌చార్జిలుగా నిరంతరం కొనుగోలు కేంద్రాలను పర్యవేక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో డీఎస్‌వో ప్రేమ్‌కుమార్, డీఎం కృష్ణవేణి, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

నిస్వార్థంగా సేవలు అందించాలి

ఎస్సీని మర్యాద పూర్వకంగా కలిసిన 2009 బ్యాచ్ కానిస్టేబుల్స్

మహబూబాబాద్ రూరల్, నవంబర్ 4 : ప్రజలకు నిస్వార్థంగా సేవలందించాలని ఎస్పీ సుధీర్‌రాంనాథ్ కేకన్ పోలీసులకు సూచించారు. సోమవారం ఎస్పీ క్యాంపు కార్యాలయంలో 2009 బ్యాచ్ పోలీస్ కానిస్టేబుల్స్, సిబ్బంది ఆయనను మర్యాద పూర్వకంగా కలువగా, వారితో మాట్లాడారు. 15 సంవత్సరాలుగా నిజాయితీ, నిస్వార్థంగా పనిచేస్తూ జిల్లాలో మంచి సేవలు అందిస్తున్నారన్నారు. 15 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా కానిస్టేబుల్స్‌కు ఎస్పీ శుభాకాంక్షలు తెలిపారు.

లక్ష్యంలేని ప్రయాణం ప్రమాదకరం

- అదనపు ఎస్పీ చెన్నయ్య
- ప్రథమ స్థానం పొందిన రంగారెడ్డి బాలబాలికల జట్లు

బాలికల విభాగంలో ప్రథమ బహుమతి పొందిన రంగారెడ్డి జట్టు

కేసముద్రం, నవంబర్ 4 : లక్ష్యం లేని ప్రయాణం ప్రమాదకరమని, లక్ష్యం లేని చదువు కూడా వ్యర్థమని అదనపు ఎస్పీ చెన్నయ్య అన్నారు. కేసముద్రం మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో మూడు రోజులుగా జరుగుతున్న 68వ ఎస్‌జీఎఫ్ రాష్ట్ర స్థాయి బాస్కెట్ బాల్ పోటీల ముగింపు సమావేశానికి ఆయన హాజరయ్యారు. బాలుర విభాగంలో ఫైనల్ మ్యాచ్‌లో హైదరాబాద్ జట్టుపై రంగారెడ్డి జట్టు విజయం సాధించింది. నిజామాబాద్, ఖమ్మం జట్లు సంయుక్తంగా 3వ స్థానంలో నిలుచాయి. బాలికల విభాగంలో ఫైనల్ మ్యాచ్‌లో హైదరాబాద్ జట్టుపై రంగారెడ్డి జట్టు విజయం సాధించింది. 3వ స్థానంలో నిజామాబాద్, ఖమ్మం జట్టు సంయుక్తంగా నిలిచాయి. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో అదనపు ఎస్పీ బహుమతులు ప్రదానం చేసి మాట్లాడారు. ఓటమికి బాధపడకుండా లోటుపాట్లను గుర్తుంచుకొని మళ్లీ ప్రయత్నించాలన్నారు. ప్రతి విద్యార్థి క్రమ శిక్షణను పెంపొందించుకోవాలని, ప్రతి పనిలోనూ పట్టుదల, ఏకాగ్రత ఉండాలన్నారు. చదువుతోపాటు క్రీడల్లో రాణిస్తే ఉద్యోగ అవకాశాలు అధికంగా ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి, సింగిల్ విండో వైస్ చైర్మన్ అల్లం నాగేశ్వర్‌రావు, సీఐ సర్వయ్య, ఆర్గనైజర్ రావుల మురళి, హెచ్ఎం రాజు, పీఈటీలు రాజేందర్, శంకర్ పాల్గొన్నారు.

పెద్దచెరువులో చేప పిల్లలను వదులుతున్న ఎమ్మెల్యే కోరం కనకయ్య

ఉచిత చేపపిల్లలతో మత్స్య కారుల అభివృద్ధి

ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య

బయ్యారం, నవంబర్ 4 : ఉచిత చేపపిల్లలతో పంపిణీతో మత్స్యకారులు ఆర్థికంగా అభివృద్ధి చెందుతారని ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు. కోటగడ్డ సమీపంలోని పెద్ద చెరువులో 2.94 లక్షల చేప పిల్లలను వదిలారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉచిత చేప పిల్లల పథకంతో మత్స్య కారులకు జీవనోపాధి లభిస్తుందన్నారు. ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలకు అండగా ఉంటుందన్నారు. అనంతరం కోటగడ్డలో ఏర్పాటు చేసిన ఐకేపీ కోనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. అనంతరం సొసైటీ ఆవరణలో చైర్మన్ మూల మధుకర్‌రెడ్డి ఆధ్వర్యంలో పలువురు లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో విజయలక్ష్మి, సొసైటీ చైర్మన్ మధుకర్‌రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వెంకటేశ్వర్లు, మత్స్య శాఖ జిల్లా అధికారి వీరన్న, సహకార సంఘాల అడ్‌హక్ కమిటీ చైర్మన్ కొత్తూరు రమేశ్, నాయకులు ప్రభాకర్‌రెడ్డి, శ్రీనివాస్, ప్రవీణ్ నాయక్, నాగేశ్వరావు, వెంకటపతి, సంపత్ పాల్గొన్నారు.

విద్యుత్ సమస్యలు రాకుండా చూడాలి

సమీక్షలో ఎమ్మెల్యే రాంచంద్రూనాయక్

సమీక్షలో విద్యుత్ అధికారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాంచంద్రూనాయక్

దంతాలపల్లి నవంబర్ 4 : రైతులు, విద్యుత్ వినియోగదారులకు ఎలాంటి సమస్య రాకుండా నిరంతరం సరఫరా చేయాలని డోర్నకల్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రాంచంద్రూనాయక్ అన్నారు. మండల కేంద్రంలోని బాలాజీ ఫంక్షన్ హాల్‌లో సోమవారం విద్యుత్ అధికారులు, సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన పొలంబాట, విద్యుత్ ప్రమాదాలపై అవగాహన, గృహజ్యోతి, రూ. 940కే కొత్త మీటర్ల మంజూరుపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ ఎస్సీ నరేశ్, డీఏ మధుసూదన్, ఏఈ ప్రవీణ్ పాల్గొన్నారు.

నిబద్ధతతో కులగణన చేయాలి

తొర్రూరు : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కులగణనలో ఎలాంటి తప్పిదాలకు తావులేకుండా, నిబద్ధతతో చేయాలని ఎంపీడీవో నర్సింగారావు, మున్సిపల్ కమిషనర్ శాంతికుమార్ సూచించారు. సోమవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో సర్వేపై ఎన్యుమరేటర్లకు అవగాహన సదస్సు నిర్వహించి మాట్లాడారు. త్వరగా కులగణనను పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాస్, ఎంఈవో బుచ్చయ్య, ఎంపీవో పూర్ణచందర్, తదితరులు పాల్గొన్నారు.

బకాయి వేతనాలు విడుదల చేయాలి

మహబూబాబాద్ రూరల్, నవంబర్ 4 : జీపీ కార్మికుల బకాయి వేతనాలు వెంటనే విడుదల చేయాలని తెలంగాణ ప్రగతిశీల గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు కొత్తపల్లి రవి ఒక ప్రకటనలో తెలిపారు. ఐదు నెలల వేతనాలు పెండింగ్‌లో ఉన్నాయని, నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు అందిస్తున్న జీపీ కార్మికులకు ప్రభుత్వం వేతనాలను అందించడం లేదని, దీంతో కుటుంబ సభ్యులు సమస్యలను ఎదుర్కొంటున్నట్లు తెలిపారు. వెంటనే వేతనాలు విడుదల చేయాలని పేర్కొన్నారు.

పేదలకు ఇంటి నంబర్లు కేటాయించాలి

మహబూబాబాద్ రూరల్ : పేదలు నిర్మించుకున్న ఇండ్లకు వెంటనే ఇంటి నంబర్లు ఇవ్వాలని సీపీఐ పార్టీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బీ అజయ్‌సారథి అన్నారు. ఈ మేరకు సోమవారం అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పోకు వినతి పత్రాన్ని అందజేశారు. ప్రభుత్వ స్థలాల్లో కట్టుకున్న ఇండ్లకు పేదలు అన్ని రకాల పన్నులు చెల్లిస్తున్నారని, వారికి వెంటనే ఇంటి నంబర్లు ఇచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పెరుగు కుమార్, శ్రావణ్, నాగార్జున, రమేశ్ పాల్గొన్నారు.

మహిళ లపై దాడులను అరికట్టాలి

మహబూబాబాద్ రూరల్ : మహిళలపై దాడులను అరికట్టడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని పీవోడబ్ల్యూ జిల్లా కార్యదర్శి ఊకే పద్మ అన్నారు. సోమవారం పట్టణంలో ఆమె మాట్లాడుతూ.. అధికారంలో ఉన్న పార్టీలు నిందితుల కు అండగా ఉండడం వల్లే నేరస్తులకు శిక్ష పడడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో తిరుపతమ్మ, బిన్నమ్మ, ఉపేంద్ర, సాయమ్మ, రమ పాల్గొన్నారు.

ఆర్టీసీ బస్సుల్లోనే సురక్షిత ప్రయాణం

మహబూబాబాద్ రూరల్, నవంబర్ 4 : ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణే సురక్షితమని డిపో మేనేజర్ శివప్రసాద్ అన్నారు. సోమవారం ఆయన ఆర్టీసీ డిపోలో వివిధ రూట్‌లో వెళ్తున్న బస్సు సర్వీస్‌లకు సమయ సూచిక కార్డులను అందజేశారు. సమయ సూచిక ప్రకారం బస్సులు నడుపుతామని, ప్రతి ఒక్కరూ ఆర్టీసీని ఆదరించాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ నేతావత్ వెంకన్న, డ్రైవర్లు, కండక్టర్లు పాల్గొన్నారు.

ఎగ్జిక్యూటివ్ పోస్టులకు 8 మంది ఎంపిక

మహబూబాబాద్ రూరల్ : ఉపాధి కార్యాలయంలో సోమవారం నిర్వహించిన జాబ్ మేళాలో 8 మంది అభ్యర్థులు ఎగ్జిక్యూటివ్ పోస్టులకు ఎంపికయ్యారని జిల్లా అధికారి రజిత అన్నారు. శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ వారు 32 మందికి ఇంటర్వ్యూలు నిర్వహించగా, 8మంది అభ్యర్థులు ఎగ్జిక్యూటివ్ పోస్టులకు ఎంపికైనట్లు తెలిపారు.

సాధారణ ప్రసవాలపై అవగాహన కల్పించాలి

మహబూబాబాద్ రూరల్ : సాధారణ ప్రసవాలపై గర్భిణులకు అవగాహన కల్పించాలని జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి మురళీధర్ అన్నారు. సోమవారం పట్టణంలో మెటర్నల్ చైల్డ్ హెల్త్, కీటక జనిత వ్యాధులు, అసంక్రమిత వ్యాధులు, క్షయ పై ఏఎన్ఎం, ఆశలతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. 12వారాల లోపు గర్భిణులను నమోదు చేసి, మొదటి రెండు చెకప్‌లు ప్రాథమిక ఆరోగ్యం లోనే చేయాలన్నారు. క్రమంతప్పకుండా వ్యాక్సిన్లు అందించాలన్నారు. కార్యక్రమంలో డాక్టర్ సుధీర్‌రెడ్డి, సారంగం, శ్రవణ్ పాల్గొన్నారు.

పాఠశాలలు మూసి వేయడం తగదు

కేసముద్రం : కుల గణన సర్వే సమయంలో పాఠశాలలు మూసి వేయడం సరైందికాదని టీపీటీఎఫ్ మండల అధ్యక్షుడు గుండు సురేందర్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. పేద, బడుగు, బలహీన వర్గాల పిల్లలు చదువుకొనే ప్రభుత్వ పాఠశాలలను కుల గణన పేరుతో మధ్యాహ్నం మూసి వేయడం వల్ల విద్యార్థులకు నష్టం జరుగుతుందన్నారు. ప్రభుత్వం ఈ నిర్ణయాన్ని తక్షణమే వెనక్కి తీసుకొని 2 పూటలు బడి నడిచేలా చూడాలన్నారు. విద్యార్థుల భవిష్యత్‌ను దృష్టిలో ఉంచుకొని రెండు పూటలు పాఠశాల నడిపించాలని డిమాండ్ చేశారు.

కుల గణనను విజయవంతం చేయాలి

కేసముద్రం : సమగ్ర కుటుంబ ఇంటింటి సర్వేను ఎన్యుమరేటర్లు విజయవంతం చేయాలని ఎంపీడీవో ఉదయశ్రీ అన్నారు. సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ సమగ్ర కుటుంబ సర్వే నిర్వహించేందుకు 187 మంది ఎన్యుమరేటర్లకు సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఎన్యుమరేటర్లు ఒక్కొక్కరు సుమారు 175 కుటుంబాలను సర్వే చేయాలన్నారు. కార్యక్రమంలో ఎంఈవో యాదగిరి, డీటీ ఎర్రయ్య, ఈవోపీఆర్‌డీ హరిప్రసాద్, గనె యాదగిరి, అశోక్ పాల్గొన్నారు.

అధిక సాంద్రత గల పత్తిని సాగు చేయాలి

కేసముద్రం : రైతులు అధిక సాంద్రత గల పత్తిని సాగు చేయాలని మల్యాల శాస్త్రవేత్త మాలతి అన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ యూనివర్శిటీ, కేవీకే మల్యాల ఆధ్వర్యంలో మండలంలోని కోరుకొండపల్లి గ్రామంలో సోమవారం అధిక సాంద్రత గల పత్తిపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. అధిక సాంద్రత పత్తిలో ఎకరానికి 20 వేల మొక్కలు ఉంటాయని, ఒకేసారి పత్తి ఏరడానికి వస్తుందని, పత్తి కూడా నాణ్యతగా ఉంటుందన్నారు. ఎకరానికి 12క్వింటాళ్లకుపైగా దిగుబడి వస్తుందన్నారు. కార్యక్రమంలో శాస్త్రవేత్తలు కిశోర్‌కుమార్, క్రాంతికుమార్, ఏవో వెంకన్న పాల్గొన్నారు.

వీవోఏలకు రూ.20వేల వేతనం ఇవ్వాలి

నెల్లికుదురు: వీవోఏలకు నెలకు రూ.20వేల వేతనం ఇవ్వాలని మండల అధ్యక్షుడు హనుమంత్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం మండల మయూరి సమాఖ్య ఏపీఎంకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బాకాయి ఉన్న స్త్రీనిధి ఇన్సెంటివ్స్ వెంటనే గ్రామ సంఘాలకు ఇవ్వాలని, గ్రామ సంఘం నుంచి రూ. 3వేలు వేతనం ఇవ్వాలని, ప్రతి గ్రామ సంఘానికి ట్యాబ్, నెట్ సౌకర్యం కల్పించాలని, రూ.20లక్షల సాధారణ బీమా, ఆరోగ్య బీమా సౌకర్యం కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో వీవోఏలు శ్రీను, ఉపేందర్, రేణుక, సుజాత, నషియత్ పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి రూ.21లక్షల బాండ్ అందజేత

చిన్నగూడూరు, నవంబర్ 4: ఇన్‌స్టాగ్రామ్ ద్వారా దాతలు అందించిన రూ.21లక్షల ఫిక్స్‌డ్ డిపాజిట్ బాండ్‌ను మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్ సోమవారం బాధిత కుటుంబానికి అందజేశారు. నర్సింహులపేట మండలం బొజ్జన్నపేట గ్రామంలో ఓ మహిళ ఇటీవల మృతి చెందింది. ఆమెకు కుమారుడు, ఇద్దరు కూతుళ్లు ఉన్నారు. విషయం తెలుసుకున్న కురవికి చెందిన యువకుడు గంగరబోయిన రఘు తన ఇన్‌స్టాగ్రామ్‌లో తల్లిని కోల్పోయిన పిల్లలు అని పోస్టు చేశాడు. దీంతో దాతలు స్పందించి రూ.21లక్షలు అందించగా, వాటిని స్థానికుల సహాయంతో ఎస్‌బీఐలో ఫిక్స్‌డ్ డిపాజిట్ చేశారు.అందుకు సంబందించిన బాండ్ పత్రాలను ఉగ్గంపల్లిలో మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్ చేతుల మీదుగా కుటుంబ సభ్యులకు అందజేశారు. ఇన్‌స్టా గ్రామ్‌లో పోస్ట్‌పెట్టి వారి కుటుంబానికి ఆర్థిక సహాయం అందేలా కృషి చేసిన రఘును రెడ్యా అభినందించారు. ఈ కార్యక్రమంలో వినోద్‌కుమార్,యాకన్న, అనిల్, సురేశ్, రవి, నరేశ్, స్థానిక బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

బాలుడి అదృశ్యం

గోపాల్(ఫైల్)

మహబూబాబాద్ రూరల్, నవంబర్ 4 : బాలుడు అదృశ్యమైన ఘటన పట్టణంలో సోమవారం జరిగింది. టౌన్ సీఐ దేవేందర్ కథనం ప్రకారం.. బయ్యారం మండలం రామగుండాల శివారు పెంకుతండాకు చెందిన అంగోత్ ప్రసాద్ కుమారుడు గోపాల్ పట్టణంలోని ఏకశిలా స్కూల్‌లో 10వ తరగతి చదువుతూ హాస్టల్‌లో ఉంటున్నాడు. సోమవారం ఉదయం హాస్టల్ వార్డెన్ రాజశేఖర్ అంగోత్ గోపాల్ ఉండే గదికి వెళ్లి చూడగా కనిపించలేదు. తల్లిదండ్రులకు ఫోన్ చేసి అడిగినా రాలేదని చెప్పారు. వార్డెన్ రాజశేఖర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు.

PUBLIC NOTICE

ఇందుమూలముగా నా క్లయింటు M/s Shriram Finance Limited, Thirumalagiri బ్రాంచి వారు ఇచ్చిన బోగోట్టా ప్రకారము యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలులో చూపిన స్థిరాస్తిని రిజిష్టరు తనఖా చేయించుకొని **శ్రీ/శ్రీమతి సుదగాని రామ్‌మోహన్, తండ్రి: విజయ్‌కుమార్ గారికి** ఋణము యిచ్చుటకు నిర్ణయించుకొన్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూలు స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు, చార్జీలు, క్రయములు, తనఖాలు, అగ్రిమెంటు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్న ఎడల నేటి నుండి (7) ఏడు దినములలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి అభ్యంతరములకు నా క్లయింటు భాధ్యులు కారు.

SCHEDULE OF THE PROPERTY

పురపాలకసంఘం తొర్రూరు మండలం, మండల పరిషత్తు తొర్రూరు, జిల్లా, జిల్లా పరిషత్తు మహబూబాబాద్ మరియు జిల్లా జిష్టారు వరంగల్, సబ్-రిజిష్టారు మహబూబాబాద్ వారి పరిధిలో గల తొర్రూరు రెవెన్యూ గ్రామ పరిధిలోని సర్వే నెం. 158/1/1 మిం.లే., ప్లాట్‌నె. 05లోని భాళీ స్థల విస్తీర్ణం 181.87 చ.గ.లు సమము 152.01 చ.మీ.లు ఇందులో ఎటువంటి కట్టడములు నిర్మాణములు లేవు. హద్దులు: తూర్పు: 60 ఫీట్ల వెడల్పు రోడ్డు, పడమర: ప్లాట్ నెం. 23, ఉత్తరం: ప్లాట్‌నెం. 06, దక్షిణం: ప్లాట్ నెం. 04.

Sd/- **NALLELLA SURENDER, NALLELLA SUHAS**
ADVOCATES,
H.No. 1-8-489, Haritha Residency, Balasamudram, HANAMKONDA, Warangal. Cell: 9849365117

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

CHANGE OF NAME

I, **CHANDRAMATHI DEVI IDULAPURAM** (Old Name) W/o **BOLLOJU VENKATESHWARLU** R/o H.No. 6-8-76, Brahmanawada, Hanamkonda, Hanumakonda Dist., TG., India Pin-506001 declare that I changed my name from **CHANDRAMATHI DEVI IDULAPURAM** (Old Name) to **PAVANI CHANDRAMATHI DEVI BOLLOJU** (New Name) and solemnly declare.

NTW-000

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777961
WARANAGAL
9182777556
JAYASHANKAR BHUPALPALLY
9182777559
MULUGU
9182777135
MAHABUBABAD
9182777557
JANGAON
9182777565

సమస్యలు పరిష్కరించాలని బీఈడీ అభ్యర్థుల నిరసన

తొర్రూరులో నిరసన తెలుపుతున్న బీఈడీ అభ్యర్థులు

తొర్రూరు : బీఈడీ అభ్యర్థుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ తొర్రూరు డివిజన్ కేంద్రంలోని బస్టాండ్ చౌరస్తాలో సోమవారం బీఈడీ అభ్యర్థులు నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బీఈడీ అభ్యర్థులకు డీఎస్సీలో ఎస్టీటీకి అవకాశం కల్పించాలని, స్కూల్ అసిస్టెంట్ ప్రమోషన్ కోటాలో ఎస్‌జీటీలకు 20శాతం మాత్రమే కేటాయించాలన్నారు. 80 శాతం స్కూల్ అసిస్టెంట్ పోస్టులను డైరెక్ట్ రిక్రూట్మెంట్ ద్వారానే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రమేశ్, అశోక్, సతీశ్, జ్యోతి, సరిత, వనిత, స్వాతి, రమ పాల్గొన్నారు.

రూ.40 వేల విరాళం

కురవి, నవంబర్ 4 : మండలంలోని అయ్యగారిపల్లి గ్రామంలో సోమవారం పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన, ఊరేగింపు కార్యక్రమంలో ముఖ్య అతిథిగా కిసాన్ పరివార్ సీఈవో డాక్టర్ వివేక్ దంపతులు పాల్గొన్నారు. కుటుంబ సమేతంగా ప్రత్యేక పూజలు చేశారు. విగ్రహ ప్రతిష్టాపనకు రూ.40వేల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎల్‌హెచ్‌పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు భీమానాయక్, కురవి మండల కో ఆర్డినేటర్ శివవర్మనాయక్, నర్సింహులపేట మండల కో ఆర్డినేటర్ రామ్మూర్తి, చిన్న గూడూరు మండల కో ఆర్డినేటర్ శంకర్‌నాయక్, రాందాస్‌నాయక్ పాల్గొన్నారు.

పంచాయతీ కార్యదర్శుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడిగా రంజిత్

కేసముద్రం, నవంబర్ 4: మండలంలోని ఉప్పరపల్లి గ్రామ పంచాయితీ కార్యదర్శి రంజిత్‌ను రాష్ట్ర పంచాయతీ కార్యదర్శిల సంఘం, టీఎన్‌జీవో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడిగా నియమించినట్లు టీఎన్‌జీవో రాష్ట్ర అధ్యక్షుడు మారం జగదీశ్వర్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. తన నియామకానికి కృషి చేసిన జిల్లా అధ్యక్షుడు వడ్డెబోయిన శ్రీనివాస్, టీజీవో అధ్యక్షుడు రఫీ, పంచాయతీ కార్యదర్శులకు రంజిత్ కృతజ్ఞతలు తెలిపారు.

ఆత్మహత్య కేసులో ఒకరు అరెస్టు

నర్సింహులపేట, నవంబర్ 4 : వరకట్న వేధింపులతో వివాహిత ఆత్మహత్యకు పాల్పడిన ఘటనలో ఒకరిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై సురేశ్ తెలిపారు. ఎస్సై కథనం ప్రకారం.. మండలంలోని బాసుతండా గ్రామ పంచాయతీకి చెందిన గుగులోత్ శిరీష(28) వరకట్న వేధింపులతో పురుగుల మందు తాగి, చికిత్స పొందుతూ మృతి చెందింది. ఈ ఘటనలో గుగులోత్ వెంకన్నను సోమవారం అరెస్టు చేసి రిమాండ్‌కు పంపినట్లు ఎస్సై తెలిపారు.

విద్యుదాఘాతంతో వివాహిత మృతి

నెల్లికుదురు, నవంబర్ 4 : విద్యుదాఘాతంతో వివాహిత మృతి చెందిన ఘటన మండలంలో జరిగింది. ఎస్సై చిర్ర రమేశ్‌బాబు కథనం ప్రకారం... తండాకు చెందిన రామావత్ వినోద(35) సోమవారం సాయంత్రం ఇంటి ముందున్న రేకుల కొట్టంలో కట్టి ఉన్న దండెంపై దుస్తులు ఆరేస్తుండగా విద్యుదాఘాతానికి ఘాతానికి గురైంది. దవాఖానకు తీసుకెళ్లేందుకు ప్రయత్నించేలోపు మృతి చెందింది. మృతురాలికి భర్త, ఇద్దరు పిల్లలు ఉన్నారు. భర్త సతీశ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని పోస్టుమార్టంకై మృతదేహాన్ని మహబూబాబాద్‌కు తరలించారు.

కంచర్లగూడెంతండాలో దొంగతనం

9 తులాల బంగారం, 40 తులాల వెండి, రూ.90వేల నగదు

కురవి, నవంబర్ 4 : కురవి మండలం కంచర్లగూడెం తండాలో తేజావత్ కిషన్ అనే వ్యక్తి ఇంట్లో సోమవారం ఉదయం 9గంటల నుంచి సాయంత్రం 4 గంటల సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు చోరీకి పాల్పడ్డారు. బాధితుడి కథనం ప్రకారం.. తండాకు చెందిన కిషన్, అతడి భార్య వ్యవసాయ పనులకు వెళ్లి ఇంటికి వచ్చే సరికి తాళం తీసి ఉంది. అనుమానంతో ఇంట్లోకి వెళ్లి చూడగా 9తులాల బంగారం, 40 తులాల వెండి పట్టీలు, రూ.90వేల నగదు కనబడలేదు. వెంటనే 100కు డయల్ చేయడంతో మహబూబాబాద్ రూరల్ సీఐ సర్వయ్య ఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు. క్లూస్ టీం వేలిముద్రలను సేకరించారు.

జిల్లా విద్యాశాఖ అధికారిగా రవీందర్‌రెడ్డి

మహబూబాబాద్ రూరల్, నవంబర్ 4 : ఆదిలాబాద్ జిల్లా డైట్ కళాశాల లెక్చరర్, జిల్లా విద్యాశాఖ అధికారిగా విధులు నిర్వర్తిస్తున్న రవీందర్‌రెడ్డి ని జిల్లా విద్యాశాఖ అధికారిగా నియమిస్తూ డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ సోమవారం ఉత్తర్వులను జారీ చేశారు. ప్రస్తుతం ఇన్‌చార్జి డీఈవోగా పని చేస్తున్న రాజేశ్వర్ యథావిధిగా ఏడీగా విధులను నిర్వర్తించనున్నారు.

సర్వేతో విద్యార్థుల మనుగడ ప్రశ్నార్థకమే

నెల్లికుదురులో ఎంపీడీవోకు వినతిపత్రం అందజేస్తున్న టీపీటీఎఫ్, డీటీఎఫ్ నాయకులు

నెల్లికుదురు, నవంబర్ 4 : ప్రాథమిక పాఠశాలల్లో విధులు నిర్వర్తిస్తున్న హెచ్ఎంలు, ఉపాధ్యాయులతో మధ్యాహ్నం సమగ్ర కుల గణన కుటుంబ సర్వే నిర్వహిస్తే ప్రాథమిక స్థాయి విద్యార్థుల మనుగడ ప్రశ్నార్థకం అవుతుందని టీపీటీఎఫ్, డీటీఎఫ్ నాయకులు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ మేరకు సోమవారం ఎంపీడీవో, ఎంఈవోలకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సంఘం బాధ్యులు మాట్లాడుతూ.. ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులు ఉదయం పాఠశాలకు వెళ్లి మధ్యాహ్నం సర్వేలో పాల్గొనాలనే ప్రభుత్వ నిర్ణయంతో విద్యార్థులు తీవ్రంగా నష్టపోతారని అన్నారు. మధ్యాహ్నం సర్వేకు కుటుంబ సభ్యులు సహకరించరని అన్నారు. ఈ కార్యక్రమంలో టీపీటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు ఎండీ సైదులు పాషా, డీటీఎఫ్ జిల్లా కౌన్సిల్ సభ్యుడు యాదగిరి, సం